ధరణి దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలి

ప్రచార పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 3:ధరణి దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తాసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ నిర్వహించిన వీసీలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ తాసిల్దార్లతో వీసీలో మాట్లాడారు. ముఖ్యంగా మక్తల్, నారాయణపేట, ఊట్కూర్ మండలాల్లో ఎక్కువగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని క్లియర్ చేయాలన్నారు. ధరణి సమస్యలపై ఆర్డీవో తమ లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకు ప్రొసీడింగ్ ఆర్డర్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, తిరస్కరిస్తే ఎందుకు రిజెక్ట్ చేశారో తెలుపుతూ రిమార్కులు నమోదు చేయాలన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్‌లో ఉన్న మండలాలపై ఆర్డీవో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ఆర్డీవో మధుసూదన్, తాసీల్దార్‌లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పాఠశాలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

- అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్

మూసాపేట, ఆగస్టు 3 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. మండలంలోని చక్రాపూర్ గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని, పల్లెప్రకృతివనంను పరిశీలించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి కార్తీక్ ఉద్యోగ రెగ్యూలరైజేషన్‌లో భాగంగా పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరాతీశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో పరిశుభ్రతను పాటిస్తే వ్యాధులను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్యతో పాటు ఆయాశాఖల అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పోటీలను పరిశీలిస్తున్న డీఈవో అబ్దుల్‌గని

నారాయణపేటరూరల్, ఆగస్టు 3: జిల్లా కేంద్రంలోని కృష్ణగోకులం పాఠశాలలో శనివారం జిల్లాస్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను డీఈవో అబ్దుల్‌గని ప్రారంభించారు. త్రిదండి చిన్నజీయర్ స్వామి ప్రజ్ఞవికాస్ ట్రస్టుద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల మీడియం వారికి ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని, దైవభక్తిని పెంపొందించుకోవాలన్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైతే ప్రథమ బహుమతిగా రూ.7వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా ఆగస్టు 7న అందజేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.5వేలు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ట్రస్మ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ విశాల యాదయ్యశెట్టి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఖైదీలకు నాణ్యమైన ఆహారం అందించాలి

- జిల్లా జైలును సందర్శించిన జడ్జి పాపిరెడ్డి

భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా జడ్జి పాపిరెడ్డి

మహబూబ్‌నగర్, ఆగస్టు 3: జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు నాణ్యమైన ఆహారం అందించాలని మహబూబ్‌నగర్ జిల్లా జడ్జి పాపిరెడ్డి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్‌లో జిల్లా జైలును తనిఖీ చేశారు. ఆవరణలో వసతులు, జైలు బారక్, వివిధ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఖైదీలకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. వసతులను మెరుగుపర్చాలని జైలు సూపరింటెండెంట్ వెంకటేశాని కి తెలిపారు. ఆయనవెంట సివిల్‌జడ్జి ఇందిరా, సిబ్బంది ఉన్నారు.

హోటల్స్‌కు గాజు గ్లాసుల పంపిణీ

మూసాపేట, ఆగస్టు 3 : మండలంలోని వేముల గ్రామంలో ఉన్న చాయ్ హోటల్స్‌కు వేములకు చెందిన రవిరాజాచారి శనివారం గాజు గ్లాసులను పంపిణీ చేశారు. హోటల్స్‌లో వాడే ఫెపర్, ప్లాస్టిక్ గ్లాసులతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంది. కావున గాజు గ్లాసులను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బాలసర్సింహులు, మాజీ సర్పంచ్ రేవతి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ఖాసీం, తిరుపతి, నాగేశ్వర్‌రెడ్డిలతో పాటు, కార్యదర్శి సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తేది:03-08-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడమేమనగా, నా క్లయింటు శ్రీమతి పాత్లావత్ రాజి భర్త బి. దీప్లానాయక్, నివాసము 5-2, సల్కలాపూర్ తాండ, సల్కలాపూర్ గ్రామము, ఘన్‌పూర్ మండలము, వనపర్తి జిల్లా, తెలంగాణ గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము, జడ్చర్ల గ్రామము మరియు శివారులోని సర్వే నెం.304 నందలి ప్లాట్ నెంబరు 26, విస్తీర్ణము 150 చదరపు గజములు గల ప్లాటుకు నా క్లయింటు యజమాని. పై కనబరచిన ప్లాటుకు సంబంధించిన లింకు దస్తావేజు నెం. 484/2003. ఎస్.ఆర్.ఓ. జడ్చర్ల ప్రస్తుతము నా క్లయింటు ఆధీనములో లేదు. పై కనబరచిన లింకు డాక్యుమెంటుకు సంబంధించి ఎవరికైనా ఏలాంటి అభ్యంతరాలు, అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి (5) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలుపగలరని ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునైనది.

పై ప్లాటుకు హద్దులు :- తూర్పు : ప్లాటు నెం.29. పడమర : 30ఫీట్ల వెడల్పు రోడ్డు. ఉత్తరం : ప్లాటు నెం. 25 . దక్షిణము : ప్లాటు నెం.27

GOPAL JHAWAR, Advocate
30-141, Venkateshwara Colony, Jadcherla-509301, Mahabubnagar Dist.
Cell : 9291211196

స్పోర్ట్స్ హాస్టల్‌కు విద్యార్థి ఎంపిక

జడ్చర్ల, ఆగస్టు 3: జడ్చర్ల మండలంలోని కోడ్గల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి విజయ్ స్పోర్ట్స్ హాస్టల్‌కు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు శనివారం ప్రకటనలో తెలిపారు. జూలైలో వరంగల్ జిల్లా హన్మకొండ జేఎన్‌ఎస్ స్టేడియంలో నిర్వహించిన హ్యాండ్‌బాల్ సెలక్షన్‌లో ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ హాస్టల్‌కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ధరణి దరఖాస్తుల వేగంగా పరిష్కారం

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 3: ధరణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఆమె సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. సక్సేషన్, మ్యుటేషన్ వంటివి లాగిన్‌లో పెండింగ్ లేకుండా చూడాలని ఆర్డీవో, తాసీల్దార్లను ఆదేశించారు. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛదనం–పచ్చదనం దినోత్సవంగా నిర్వహించాలని సూచించారు. మహిళలు, యువత, విద్యార్థులు, గ్రామ పెద్దలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని చెప్పారు. 5 నుంచి 9వ తేదీ వరకు చేయాల్సిన, చేపట్టాల్సిన పనులు, రోజువారీ షెడ్యూల్‌కు అనుగుణంగా ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. ధరణి దరఖాస్తులపై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్, నాన్‌లేఅవుట్ భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న లేఅవుట్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రులు కలెక్టర్, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావు, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఆర్డీవో నవీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, తాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నారాయణపేట టౌన్, ఆగస్టు 3: 11కేవీ ఫీడర్ మరమ్మతుల వల్ల ఆదివారం ఉదయం 10గంటల నుంచి ఒంటిగంట వరకు పట్టణంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహ్మద్ రఫీ శనివారం ప్రకటన లో తెలిపారు. యాదగిరి రోడ్డు ఫీడర్ కింద సత్యనారాయణ టెంపుల్ రోడ్, పగడిమారి రోడ్, డంపింగ్ యార్డు ఏరియా, ప్రతిభా కాలేజ్ బ్యాక్ సైడ్, శాతవాహన కాలనీ, ఎస్సీ కాలనీ, పళ్ళ హనుమాన్ టెంపుల్ ఏరియా, గురుకుల స్కూల్ రోడ్, ఎక్లాస్‌పూర్ రోడ్, యాద్గీర్ రోడ్, ఇండస్ట్రీయల్ ఏరియాలో కోత ఉంటుందన్నారు.

ఐటీఐ కోర్సుల్లో దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, ఆగస్టు 3: ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో మూడో విడుతలో ప్రవేశాల కోసం ఈనెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కన్వీనర్ గోపాల్‌నాయక్ శనివారం ప్రకటనలో తెలిపారు. 2024ఆగస్టు 1నాటికి 14ఏండ్లు పూర్తవడం, 10 లేదా 8వ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు రూ. 100 ఆన్‌లైన్‌లో చెల్లించి https: //iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

నిబంధనల మేరకే వైద్యసేవలందించాలి

మహబూబ్‌నగర్, ఆగస్టు 3: ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నిబంధనల మేరకు వైద్యసేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పద్మ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని బాధ్యతలు చేపట్టిన డా.పద్మను మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డా.రామ్మోహన్ ఆధ్వర్యంలో డాక్టర్లు కలిశారు. కార్యక్రమంలో డా.సంపత్‌కుమార్, డా.విజయ్‌కాంత్, డా.వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

వరి సాగులో జాగ్రత్తలు పాటించాలి

మూసాపేట, ఆగస్టు 3 : వరి సాగులో రైతులు జాగ్రత్తలు పాటించాలని దక్షిణ తెలంగాణ మండల సహ పరిశోధన సంచాలకుడు మల్లారెడ్డి సూచించారు. జానంపేట, కొమిరెడ్డిపల్లి, వేములలో మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం సమన్వయకర్త భరత్‌భూషణ్ రావుతో పాటు కలిసి వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీకి దరఖాస్తు

జడ్చర్ల, ఆగస్టు 3: డాక్టర్.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2024–25 విద్యాసంవత్సరానికిగాను ఈనెల 18వ తేదీలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డాక్టర్.బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య శనివారం ప్రకటనలో తెలిపారు.

ఉద్యమానికి కార్మికులు సిద్ధం కావాలి

జడ్చర్ల, ఆగస్టు 3: కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు దశల వారీగా ఉద్యమించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం చంద్రాగార్డెన్‌లో సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మహేశ్ హాజరయ్యారు. ఈనెల 5, 6వ తేదీల్లో నల్లబ్యాడ్జీలతో విధులకు రావాలని, 9, 10వ తేదీల్లో అంబేద్కర్, గాంధీమహాత్ముని విగ్రహాలకు వినతిపత్రాలు అందజేయాలని, 11నమానవ హారం, 12,13తేదీల్లో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా, 14నుంచి రిలేనిరాహార దీక్షలు చేపట్టాలని చెప్పారు.

నేరం చేస్తే శిక్షపడుతుందనే భయం కలిగించాలి

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

కానిస్టేబుల్ సన్మానిస్తున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఆగస్టు 3: నేరాలకు పాల్పడితే శిక్షపడుతుందనే భయాన్ని నేరస్థులకు కలిగించాలని మహబూబ్‌నగర్ ఎస్పీ డి. జానకి తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో పీపీ, ఏపీపీ, ఎస్‌హెచ్‌వో, సీఐ, కోర్టు లైసన్ అధికారి, కోర్టు డ్యూటీ పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ న్యాయఅధికారులు, సీఐ, ఎస్సై కోర్టు లైసన్ పోలీసు అధికారులు, కోర్టు డ్యూటీ పోలీసు అధికారుల సమన్వయంతో కృషి చేయాలన్నారు. గత నెలలో శిక్షలు పడడానికి కృషి చేసిన పీపీ, ఏపీపీ, హెచ్‌సీ, పీసీలకు ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్దన్, ఏపీపీ, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, సీఐ, ఎస్సైలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పుపై సంబురాలు

మాగనూరులో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు

మాగనూరు ఆగస్టు 3: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పుఇవ్వడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప, నాగేశ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

ధన్వాడ, ఆగస్టు 3: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో శనివారం మరికల్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే, రాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జోగురామస్వామి, బాలరాజు పాల్గొన్నారు.

వేములలో తాళం వేసిన ఇంట్లో చోరీ

చోరీ జరిగిన ఇంట్లో ఆనవాళ్ళను సేకరిస్తున్న పోలీసులు

మూసాపేట, ఆగస్టు 3 : మండలంలోని వేముల గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. ఏఎస్సై జయరాణి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వేములకు చెందిన ఉద్యాల అనంతరెడ్డికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో 25వ తేదీన ఇంటికి తాళం వేసి భార్యతో పాటు వారి కుమారుడు శేఖర్‌రెడ్డి వద్దకు హైదరాబాద్‌కు వెళ్లారు. అక్కడే ఉండి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అయితే శనివారం వారి ఇంటి పక్కల ఉండే శ్రీకాంత్ ఫోన్ చేసి మీ ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పినట్లు తెలిపారు. దీంతో వారు వెంటనే హైదరాబాద్ నుంచి వచ్చి చూసే సరికి ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఇంట్లోకి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించినట్లు, బీరువాను బద్దలుకొట్టి బీరువాలో ఉండే ఒక బంగారు గొలుసు, మూడు ఉంగరాలతో పాటు పలు వస్తువులు పోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలానికి ఏఎస్సై జయరాణి చేరుకొని క్లూస్ టీం ద్వారా ఆనవాళ్లను సేకరించారు. ఈ విషయంపై శేఖర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు : డీఈవో

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవీందర్

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 3 : విద్యార్థి దశనుంచే పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అందుకుంటారని డీఈవో రవీందర్ సూచించారు. అడ్డాకుల జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహిస్తున్న బాలసభ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజూ పాఠశాలకు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యను అందించాలి

దేవరకద్ర, ఆగస్టు 3 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని డీఈవో రవీందర్ సూచించారు. శనివారం మండల కాంప్లెక్స్ సమావేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో ఆంగ్ల సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయులు సబ్జెక్టు పూర్తి ఆవగాహనతో కల్గి ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగేంద్రమ్మ, రామలింగం ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మిడ్జిల్, ఆగస్టు 3: ప్లాట్ల విషయంలో తనకు అన్యాయం జరిగిందంటూ మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు.. మిడ్జిల్ గ్రామానికి చెందిన రమేశ్ గతంలో కొన్న ఇంటిస్థలం విషయంలో నేటి వరకు రిజిస్ట్రేషన్ చేయకపోవడం, ప్లాట్లుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. దీంతో పెద్దల సమక్షంలో సమస్య పరిష్కరించాలని ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలోనే వారం కిందట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు పట్టించుకోకపోవడంతో శుక్రవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రసుత్తం ప్రమాదం లేదని భార్య మంజుల తెలిపారు. ఈ ఘటనపై ఎస్సై శివనాగేశ్వర్‌నాయుడును వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

జడ్చర్ల, ఆగస్టు 3: బీసీలకు 42శాతానికి రిజర్వేషన్లు పెంచాలంటూ శనివారం బీసీసేన ఆధ్వర్యంలో డీఆర్‌వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరునెలల్లో 42శాతం రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు.

స్టేడియంలో లైటింగ్‌ను ప్రారంభించిన సీఐ

జడ్చర్ల, ఆగస్టు 3: జడ్చర్లలో ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో గల మినీ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేసిన లైటింగ్‌ను శనివారం జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి ప్రారంభించారు. ఫ్లైవాక్ అసోసియేషన్ అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డి ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో లైట్లు ఏర్పాటు చేశారు.

కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో పడి వ్యక్తి మృతి

దేవరకద్ర, ఆగస్టు 3 : మండలంలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై నాగన్న తెలిపిన వివరాల ప్రకారం కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో గుర్తు తెలియని వ్యక్తి (48) ప్రాజెక్టులో మృతదేహం నీటిలో తేలడంతో గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ప్రాజెక్టులో ఉన్న మృతదేహాన్ని బయటికీ తీశారు. దీంతో మృతదేహం దాదాపు రెండు, మూడురోజుల కింద ప్రాజెక్టులో పడి ఉన్నట్లు గుర్తించారు. మృతిడిని గుర్తించేందుకు వీల్లేకుండా ఉందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

బాలానగర్, ఆగస్టు 3: కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో జూలై 31న ఉరివేసుకుని ఆత్మహత్యా యత్నం చేసిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. బాలానగర్ ఎస్సై తిరుపాజీ కథనం ప్రకారం... నేరళ్లపల్లి గ్రామానికి చెందిన రవి (50) కుటుంబ ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో జూలై 31న ఉరేసుకుని ఆత్మహత్యా యత్నం చేశాడు. ఆయనను కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. శనివారం భార్యయాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుర్తుతెలియని శవం లభ్యం

కృష్ణ, ఆగస్టు 3: మండల కేంద్రంలోని కృష్ణానది వంతెన వద్ద శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని శవాన్ని స్థానికులు గుర్తించారు. వారి సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. సుమారు 35ఏండ్ల వ్యక్తికి కత్తిగాట్లు ఉన్నట్లు గుర్తించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రామస్వామి తెలిపారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

జడ్చర్ల, ఆగస్టు 3: జడ్చర్ల మున్సిపాలిటీ కావేరమ్మపేట దగ్గర ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పసర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. శనివారం ఉదయం 8గంటలకు రాజాపూర్ నుంచి జడ్చర్లకు ఎలాంటి అనుమతులు లేని టిప్పర్ అక్రమంగా ఇసుకను తరలిసుండగా పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

తల్లిపాలు అమృతంలాంటివి

నారాయణపేట టౌన్, ఆగస్టు 3: పుట్టిన పిల్లలకు తల్లిపాలు అమృతంలాంటివని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా జనరల్ దవాఖానలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరమన్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ, ఆర్ఎంవో పావని పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంలాంటివి

కృష్ణ, ఆగస్టు 3: తల్లిపాలు అమృతంలాంటివని, పిల్లలకు తప్పకుండా తల్లిపాలు ఇవ్వాలని, చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతారని డాక్టర్ సంతోషి అన్నారు. తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని శనివారం మండలంలోని గుడెబల్లూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

తల్లిపాలు అమృతం

హన్వాడ, ఆగస్టు 3: పుట్టిన బిడ్డకు తల్లిపాలుఅమృతంతో సమానమని కౌన్సిలర్ లతాశ్రీ అన్నారు. శనివారం మండలంలోని చిన్నదర్‌పల్లిలోని తిర్మాల్‌కుచ్చతండాలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు ఇచ్చే సూచనలు, సలహాలు తప్పక పాటించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అద్దెలు సక్రమంగా వసూలు చేయాలి

అదనపు కలెక్టర్ శివేంద్రప్రతా